# ముహర్రమ్ మాసం

ముహర్రమ్ ఇస్లామీయ సంవత్సరంలోని మొదటి నెల. ఇది కారుణ్యం, ఘనత మరియు శుభాల మాసం. దివ్య ఖుర్‌ఆన్‌లో సెలవీయబడింది:

إِنَّ عِدَّةَ الشُّهُورِ عِندَ اللَّهِ اثْنَا عَشَرَ شَهْرًا فِي
كِتَابِ اللَّهِ يَوْمَ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ مِنْهَا
أَرْبَعَةٌ حُرُمٌ ذَٰلِكَ الدِّينُ الْقَيِّمُ فَلَا تَظْلِمُوا
فِيهِنَّ أَنفُسَكُمْ

"యదార్థం ఏమిటంటే మాసాల సంఖ్య ఆకాశాన్ని మరియు భూమిని అల్లాహ్ సృష్టించినప్పటినుంచీ అల్లాహ్ గ్రంథంలో పన్నెండు మాత్రమే. ఇంకా వీటిలో నాలుగు హరామ్ (నిషిద్ధ) మాసాలు. ఇదే సరియైన నియమం. కనుక ఈ నాలుగు మాసాల్లో మీపై మీరు అత్యాచారం చేసుకోకండి". (అల్ తౌబ - 36)

"అరేబియాకు చెందిన విగ్రహారాధకులు తమను తాము ఇబ్రాహీం ధర్మాన్ని అవలంబించే వారమని చెప్పుకుంటారు. వారు కూడ ఈ మాసాల (జీఖాద, 1. జిల్ హిజ్జహ్, 2. ముహర్రమ్, 3. రజబ్ 4. ను గౌరవించేవారు. ఇంకా ఈ మాసాల్లో పరస్పరం కొట్లాటలు, జగడాలు, దోపిడీలను చేయకూడదని భావించేవారు ఒకవేళ వారు నిషేధించ ఈ మాసాల్లో హత్యలు, పోట్లాటలు లేక దోపిడీలకు సంకల్పించుకున్నప్పటికీ, కనీసం ఆ మాసాల్ని బాహ్యపరంగా హరామ్ అన్నమాటను గౌరవిస్తూ వాటి క్రమంలో మార్పులు చేసేవారు. అంటే ముహర్రమ్ నెలలో హత్యలు, కొట్లాటలకు దిగవలసి వస్తే ఈ సంవత్సరం ముందు సఫర్ నెల తర్వాత ముహర్రమ్ నెలగా తమ సర్దారుల చేత ప్రకటింపజేసేవారు. వారి ఈ కల్పితాలు 'నసీ' గా వ్యవహరించబడేవి. (అంటే హరామ్ మాసాన్ని హలాల్ మాసంగానూ హలాల్ మాసాన్ని హరామ్ మాసంగా చేసుకోవడాన్ని 'నసీ' అంటారు). కాబట్టి బహుదైవారాధకులు ముహర్రమ్ మాసంగా అంగీకరించినపుడు ఎటువంటి చెడ్డవనీ చేసేవారు కాదు.

## అషూరా దినం (ముహ|రం నెల పదవరోజు) ప్రత్యేకతలు

ముహ|రమ్ మాసం అయితే మొదటి నుంచీ చివరిదాకా పవిత్రతలు శుభాలతో కూడిన మాసం. కాని ఆ నెల పదవరోజును అషూరా దినం అంటారు. శాశ్వతంగా దానికి షరీఅత్ పరమైన హోదా ఉంది. ముహ|రమ్ పదవ తేది అల్లాహ్ మూసా (అ) ప్రవక్త మరియు ఆయన అనుచరులను ఫిరౌన్ దౌర్జన్యాల నుండి విముక్తి కలిగించిన రోజు, అందుచేత మూసా ప్రవక్త (అ) మరియు ఆయన అనుచరులు దానిని కృతజ్ఞతా దినంగా భావించి ఉపవాసం పాటించారు. అంతిమ దైవ ప్రవక్త (సఅసం) మక్కానుండి మదీనాకు వలస వచ్చినపుడు యూదులు ఆ రోజున ఉపవాసం పాటించటం గమనించి "మీరీనాడు ఉపవాసం ఎందుకు పాటిస్తునారు?" అని అడిగారు. దానికి వారు "ఈ రోజునే అల్లాహ్ హ|జత్ మూసా (అ) మరియు ఆయన అనుచరులకు ఫిరౌన్‌పై విజయం ప్రాప్తింపచేశాడు. కాబట్టి మూసా (అ) మరియు ఆయన అనుచరులు సంతోషం, కృతజ్ఞతా సూచకంగా ఆరోజు ఉపవాసం పాటించారు. అందువల్ల మేము ఈ రోజు ఉపవాసం పాటిస్తున్నాం" అని జవాబిచ్చారు.

ఇది విన్న దైవప్రవక్త (సఅసం) ఇలా పలికారు, "మూసా (అ) సంతోషం, కృతజ్ఞతల్లో పాలుపంచుకునే హక్కు నాకే ఎక్కువగా ఉంది" ఆయన (సఅసం) ఇంకా ఇలా అన్నారు. "నేను ఒకవేళ వచ్చే ఏడు జీవించి ఉండి ఉంటే తొమ్మిదీ, పదీ తేదీలలో ఉపవాసం పాటిస్తాను. మరొక ఉల్లేఖనలో ఆయన (సఅసం) ముస్లింలను

صُومُوا يَوْمَ عَاشُورَاءَ وَخَالِفُوا فِيهِ الْيَهُودَ صُومُوا قَبْلَهُ يَوْمًا أَوْ بَعْدَهُ يَوْمًا (احمد)

"మీరు తొమ్మిది పది తేదీలు, లేక పదీ, పదకొండు తేదీలలో ఉపవాసం పాటించండి" అని దైవప్రవక్త (సఅసం) సెలవిచ్చినట్లు పేర్కొనబడింది.

దైవప్రపవక్త (స) సెలవిచ్చారు.

أَفْضَلُ الصِّيَامِ بَعْدَ رَمَضَانَ شَهْرُ اللهِ الْمُحَرَّمُ (مسلم)

"రమజాన్ తర్వాత ముహ|రంలో ఉపవాసం ఉండటం ఉత్తమమైనది. దైవప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. అషూరా ముహ|రం నెల పదవరోజు ఉపవాసం పాటించినందువల్ల ఒక సంవత్సరంలోని పాపాలు హరించబడతాయి." (ముస్లిం)



ఈ పవిత్ర మాసపు ధార్మిక ఆచరణ ఇది. ఇది అల్లాహ్ కారుణ్యం పట్ల కృతజ్ఞతా సూచక దినం. ఇంకా, ఇది ఉపవాసం పాటించేరోజు. కాని చాలామంది ముస్లింలు ఈ మాసాన్ని సంతాపాల మాసంగా పరిగణిస్తున్నారు. ఏడ్పులు, పెడబొబ్బల మాసంగా భావిస్తున్నారు. ఇది ధర్మ వ్యతిరేక భావన. ఖుర్‌ఆన్, హదీసులకు వ్యతిరేకమైనది.

సోదరులారా! ఈనాడు ప్రపంచంలోని అనేక జాతులవారు తమ సంవత్సరపు మొదటి మాసాన్ని ఇంకా ఆ మాసపు మొదటి రోజును శుభప్రదమైన, సంతోషదాయకమైన రోజుగా భావిస్తున్నారు. ఆంగ్ల సంవత్సరపు మొదటి నెల మొదటి రోజును జనవరి 1వ తేదీని - హేపీ న్యూ ఇయర్ - గా భావిస్తారు. సంవత్సరారంభంలో సంతోషం పాటిస్తే సంవత్సరం అంతా సంతోషంగా గడుస్తుందని తలపోస్తారు. మరి మనమో? మనం ఇస్లామీయ సంవత్సరం ప్రథమ మాసాన్ని పీడగా భావిస్తున్నాం! ఏడ్పులతో గడిపితే సంవత్సరం పొడుగూ ఏడ్పులతో గడుస్తోంది. ముహ|రమ్ నెలను మనం పీడగా భావించి ఇస్లామ్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాం. ఇంకా ప్రపంచ జాతులన్నింటి మొదటి మాసాన్ని సంతోషదాయకంగా భావిస్తోంటేమనం దాన్ని దుఃఖం సంతాపాల కారకంగా భావిస్తున్నాము.

## షహాదత్ (అమరగతి)

అమరగతి పొందటం అనేది ఒక గౌరవనీయ చర్య ఒక బహుమతి. దుఃఖం, విచారాల ప్రసక్తే లేదు. అల్లాహ్ సెలవిచ్చాడుః

﴿١٦٨﴾ وَلَا تَحْسَبَنَّ الَّذِينَ قُتِلُوا
فِي سَبِيلِ اللَّهِ أَمْوَاتًا ۚ بَلْ أَحْيَاءٌ عِندَ رَبِّهِمْ يُرْزَقُونَ ﴿١٦٩﴾
فَرِحِينَ بِمَا آتَاهُمُ اللَّهُ مِن فَضْلِهِ وَيَسْتَبْشِرُونَ بِالَّذِينَ لَمْ
يَلْحَقُوا بِهِم مِّنْ خَلْفِهِمْ أَلَّا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿١٧٠﴾

"ఎవరైతే అల్లాహ్ మార్గంలో చంపబడ్డారో వారెనిః మృతులుగా భావించకండి. వాస్తవానికి వారైతే సజీవులే. తమ ప్రభువునుండి జీవికను పొందుతున్నారు. అల్లాహ్ తన కృపతో ప్రసాదించిన దానితో వారు ఎంతో సుఖంగా సంతోషంగా ఉన్నారు. మరియు ఏ విశ్వాసులయితే వారి వెనుక ప్రపంచంలో ఉండిపోయ్యారో, ఇంకా అక్కడకు చేరలేదో

వారికి ఏ విధమైన భయంకాని, దుఃఖంకాని కలిగే అవకాశం లేదని వారు నిశ్చింతగా ఉన్నారు. అల్లాహ్ బహుమానాలకు ఆయన అనుగ్రహాలను వారు పొంగిపోతున్నారు. విశ్వాసుల ప్రతిఫలాన్ని అల్లాహ్ వృధా కానివ్వడని వారికి తెలిసిపోయింది." (ఆలి ఇమ్రాన్: 169-171)

<u>వివరణ :-</u> షహీదులు ( అమరవీరులు) సజీవులే సజీవుల గురించి ఏడ్వటం తప్పు షహీదులు సజీవులే సజీవుల గురించి గుండెలు బాదుకోవటం తప్పు. అమరవీరులు స్వర్గంలో రుచికరమైన పదార్థాలను భుజిస్తున్నారు. ఇంకా అల్లాహ్ సమక్షంలో సంతోషంగా ఉన్నారు. మరియు విజయులయ్యారు. కాబట్టి అమరవీరుల గురించి విచారించటం. దుఃఖించడం తప్పు ఇమామ్ హుసైన్ (రజి) అమరవీరులు. వీరమరణా పొందిన వారి గురించి దివ్యఖుర్ఆన్‌లో 'వారు సజీవులుగా, సంతోషంతో సుఖంగా ఉన్నారంటోంది. కాబట్టి ఇమామె హుసైన్(రజి) కోసం మొహర్రమ్ పదవ తేదీన ఏడ్వటం, మొత్తుకోవటం గుండెలు బాదుకోవటం, పెడబొబ్బలు పడటం విచారపడటం అతిస్పష్టమైన తప్పు. అజ్ఞానంతో కూడిన చర్య మొహర్రమ్ పదవ తేదీ ఉపవాసం పాటించవలసిన దినం. అది పానీయాలు త్రాగే రోజు కాదు. మరణించిన దినం కాని, సంతాప దినం కాదు. ఎందుకంటే వీరమరణంపొందిన కారణంగా ఇమామె హుసైన్‌కు లాభమేకాని నష్టం జరగలేదు. ఇమామె హుసైన్ స్థాయి పెరిగింది కాని తరగలేదు. ఇమామె హుసైన్ (రజి) స్వయంగా వీరమరణంపొంది. సంతోషించారే తప్ప దుఃఖపడలేదు. విచారణకు గురికాలేదు.

పై వాక్యాల అవతరణా కాలంలో 40 లేక 70 మంది ప్రవక్త సహచరులు బీరె మవూనా వైపు పంపబడ్డారు. ఈ బృందం ఆ బావికి ఎగువగా ఉన్న గుహ దగ్గరకు చేరుకుని అక్కడ మజిలీ చేసింది. "ప్రాణాలకు తెగించి దైవప్రవక్త (సఅసం) సందేశాన్ని అక్కడి వారికి వినిపించే సాహసం ఎవరు చేస్తారు?" అని పరస్పరం చర్చించుకోసాగారు. ఒక సహాబి అందుకు సంసిద్ధుడయి అక్కడి వారి ఇండ్ల దగ్గరకు వెళ్ళి బిగ్గరగా ఇలా అన్నాడు, "బీరె మవూనా వాసులారా! వినండి. నేను దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (సఅసం) దూతను. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు మరొకరు లేరనీ, హజ్రత్ ముహమ్మద్ (సఅసం) దైవదాసుడు మరియు సందేశహరుడు అనీ నేను సాక్ష్యమిస్తున్నాను."



ఈ మాటలు వినగానే ఒక తిరస్కారి విల్లంబులతో తన ఇంటి నుండి బయటకు వచ్చి, అదను చూసుకొని ఆ సహాబీపై ఒక బాణం వదిలాడు. అది రివ్వున వచ్చి ఆ సహాబి డొక్కలో ఒకవైపు గుచ్చుకుని రెండోవైపునుండి బయటకు వచ్చింది. ఆ సహాబి నోటినుంచి అప్రయత్నంగా "కాబా ప్రభువు సాక్షిగా! నేను అమరగతుల స్థాయిని పొంది విజయుడ్నయ్యాను" అన్న మాటలు వెలువడ్డాయి. (కాబట్టి ఇమామ్ హుసైన్ (ర) కూడా అమరగతులై విజయులయ్యారు. విజయుడయిన వ్యక్తి గురించి గుండెలు బాదుకోవటం ఘోరమైన తప్పిదం).

ఇక తిరస్కారులు ఆ సహాబి అడుగుజాడల్ని పసిగట్టి అనుసరిస్తూ ఆ గుహను సమీపించారు. వారి నాయకుడు ఆమిర్ బిన్ తుఫైల్ అన్నవాడు ఆ విశ్వాసులందర్నీ చంపివేశాడు. హజ్రస్ అనస్ (రజి) సెలవిచ్చారు. "వారి గురించి దివ్య ఖుర్ఆన్‌లో ఈ విధంగా ప్రస్తావించబడింది. "మా తరఫునుండి మా జాతి వారికి ఈ కబురు అందజేయండి. మేము మా ప్రభువును చేరుకున్నాం. ఆయన మమ్మల్ను (దాసులుగా) ఆమోదించాడు. మేమూ ఆయన నిర్ణయానికి తల ఒగ్గాము." (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

హజ్రత్ మస్రూఖ్ వివరించారు. "మేము హజ్రత్ అబ్దుల్లాను ఈ వాక్యం యొక్క భావం ఏమిటి? అని అడగ్గా, హజ్రత్ అబ్దుల్లా సెలవిచ్చారు. "మేము దైవప్రవక్త (సఅసం)ను ఈ ఆయత్ భావం అడగ్గా ఆయన (సఅసం) ఇలా సెలవిచ్చారు. "షహీద్ (అమరగతు)ల ఆత్మలు పచ్చని పక్షుల రూపంలో ఉన్నాయి. అర్ష్ (దైవపీఠం) క్రింద గాజు గుమ్మటాలు ఉన్నాయి. ఆపచ్చని పక్షులు ఈగాజు గుమ్మటాల్లో ఉంటాయి. ఈ పక్షులు (అమరగతులయినవారు) స్వర్గంలో యధేచ్ఛగా సంచరిస్తూ ఆ గుమ్మటాలలో విశ్రమిస్తాయి.

వారి ప్రభువు వారి వైపు చూసి "ఇంకా ఏమయినా కావాలా?" అని ఆదేశిస్తాడు. ఓ ప్రభూ! ఇంకా ఏం అడగమంటావు. స్వర్గం అంతా ఎక్కడ కావాలంటే అక్కడ స్వేచ్ఛగా తిరుగుతున్నాము. అన్ని విధాలా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనిచ్చావు. ఇంకా ఏమి అడిగేది? అని అమరగతులు బదులిస్తారు. తిరిగి అల్లాహ్ రెండోసారి, మూడోసారి ఇలాగే వాకబు చేస్తాడు. "మీకేమి కావాలి" అని ఏదో ఒకటి జవాబు ఇవ్వాలి గదా అని షహీదులు "

ఓ ప్రభూ మా అత్మలను మా శరీరాలలోకి మరల ప్రవేశపెట్టు. మేము తిరిగి ఇహలోకానికి వెళ్ళి నీ మార్గంలో జిహాద్ చేస్తాం. మరణిస్తాం ఇదే మేము కోరేది" అని ప్రార్థిస్తారు. (అంటేషహాదత్ (అమరగతి) స్వర్గం కన్నా ఉత్తమమ్ అన్నమాట). (సహీహ్ ముస్లిం).

దైవప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. "చనిపోయిన వారు, వారి పర్యవసానం అల్లాహ్ వద్ద మంచి దయి వుంటే వారు తిరిగి ఇహలోకానికి రావడానికి ఇష్టపడరు. అదే షహీదులయితే తమను తిరిగి ఇహలోకానికి పంపిస్తే, మరోసారి దైవమార్గంలో షహీదులవాలని కోరకుంటారు. ఎందుకంటే అమరగతులయిన వారి షహాదా ఎటువంటిదో వారు కళ్ళారా చూస్తున్నారు కనుక!" (ముస్నద్ అహ్మద్)

## కర్బలా షహీదుల (అమరవీరుల) గురించి ఎందుకు విలపించాలి?

ఇమామ్ హుసైన్ (రజి) మరియు ఆయన అనుచరులు హిజ్రీ 60వ సం.లో కర్‌బలా వద్ద (ఇరాక్) అన్యాయానికి గురయి అమరగతిపొందారు. వాస్తవంగా మనం వారిని షహీదులుగా అంగీకరిస్తే, ఇంకా దైవమార్గంలో అమరగతులయినవారు మృతులు కాదు, సజీవులే అన్న వాస్తవాన్ని, వారు తమ ప్రభువు వద్ద జీవికను పొందుతున్నారు కాబట్టి షహీదులు సజీవులు విజయులు అన్న యదార్థాన్ని మనం నమ్ముతుంటే ఆ షహీదులను తల్చుకొని ఏయేటి కాయేడు సంతాపం, శోకం పాటించడంలో అర్థమేముందీ? అలా ఎందుకు చేయాలి? ఇమామె హుసైన్ (రజి) విఫలులయ్యారా? లేక ఇమామె హుసైన్ (రజి) మరణించారా? లేక ఇమామె హుసైన్ (రజి) స్థాయి పడిపోయిందా? లేదు. వీటిలో ఏదీ సరికాదు. మరి విలపించడమెందుకు? విచారించడమెందుకు? ఇవన్నీ షియావర్గం వారి చేష్టలు. ఇవన్నీ తప్పుడు ఆచారవ్యవహారాలు, ముస్లింలు అటువంటి పనుల్లో ఉత్సాహం చూపరాదు. పంజాలు, జండాల అవిష్కరణ, మూకుళ్ళు (కుండే) షర్బత్‌డొంగాలు - ఇవన్నీ తప్పుడు పనులు, బదరు, ఉహద్ యుద్ధాలలో ఎందరో సహబాలు అమరగతులయినప్పుడు వారి గురించి దైవప్రవక్త (సఅసం) శోకంపాటించారా? విలపించారా? లేదు. ఎంతమాత్రం అలా చేయలేదు. హమ్‌జా (ర) అమరగతి నొందలేదా? అవును. అమరగతి నొందారు. ఆయన ముక్కు, చెవులు కోయబడ్డాయి. ఆయన గుండె తీసి నోటిలో పెట్టుకుని నమిలింది ఒక శత్రు స్త్రీ.



ఆయన కాళ్ళూ చేతులు విరగ్గొట్టబడ్డాయి. దైవప్రవక్త (సఅసం) ఆయన యొక్క ఈ స్థితిని చూసి చింతాక్రాంతులయ్యారు. ఆయనకు 'సయ్యిదుష్షుహదా' (షహీదుల నాయకుడు) అన్న బిరుదునిచ్చారు. ఇంత జరిగినా దైవప్రవక్త (సఅసం) గాని, సహబాలుగానీ హమ్‌జా (ర) గురించి 'మాతమ్' చేయలేదు. (విలపించలేదు). శోకసముద్ర ములోమునగలేదు.

హమ్‌జ (ర) అమరగతులయిన తర్వాత ఏడేళ్ళ వరకూ దైవప్రవక్త (సఅసం) ఇహలోకంలోనే ఉన్నారు. ప్రతియేడూ హమ్‌జా వర్థంతి వచ్చింది. కాని దైవప్రవక్త (సఅసం) కానీ ఆయన అనుచరులు కానీ విలపించలేదు. ఎందుకంటే ఆయన సజీవంగా ఉన్నారు. విజయవంతులయి దైవసన్నిధిలో సంతోషంగా ఉన్నారు. ఇస్లామీయ షరీఅత్ (ధర్మశాస్త్రం) ప్రకారం لَا يَحِلُّ لِامْرَأَةٍ تُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ أَنْ
تُحِدَّ عَلَى مَيِّتٍ فَوْقَ ثَلَاثَةِ أَيَّامٍ إِلَّا عَلَى
زَوْجٍ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْرًا (بخاری، مسلم)

చనిపోయిన వారిగురించి మూడు రోజుల కంటే ఎక్కువ రోజులు శోకం, దుఃఖం విచారం ప్రకటించటం ధర్మ సమ్మతంకాదు. భర్త చనిపోయిన స్త్రీ మాత్రమే నాలుగు మాసాల పదిరోజులు శోకం పాటించవచ్చు)

కాని యువకుల కోసం విలపించడం అనేది ఇస్లాంలో ఎక్కడాలేదు. దైవప్రవక్త (సఅసం) సెలవిచ్చారు.

(١) لَيْسَ مِنَّا مَنْ ضَرَبَ الْخُدُودَ وَشَقَّ الْجُيُوبَ وَدَعَا بِدَعْوَى الْجَاهِلِيَّةِ (بخاری، مسلم)

(٢) أَنَا بَرِيءٌ مِمَّنْ حَلَقَ وَصَلَقَ وَخَرَقَ (بخاری، مسلم)

గుండెలు బాదుకుని, బట్టలు చింపుకునే అజ్ఞాన కాలపు వారివలె లబ లబ మొత్తుకోవడం వంటి చేసేవాడు మాలోని వ్యక్తి కాడు. (బుఖారీ, ముస్లిం)

కాబట్టి ఇమామె హుసైన్ (ర) కోసం శోకం, దుఃఖ, సంతాపం పాటించడం ప్రవక్త (సఅసం) పట్ల ప్రేమగా, అయిన కుటుంబీకుల పట్ల ప్రేమగా భావిస్తారు. నిజానికి అలా చేయడం దైవప్రవక్త (సఅసం) అదేశానికి విరుద్ధం. ఇస్లామీయ షరీయత్‌ను ధికురించటం అవుతుంది. ఇది ధర్మవిరుద్ధం, భ్రష్టత్వపు చేష్ట ఇది పాప కార్యం దీన్ని షియా వర్గీయులు ప్రారంభించారు. దైవప్రవక్త (సఅసం) అనుయాయులమనీ ప్రవక్త సంప్రదాయాన్ని నెలకొల్పేవారమని చెప్పుకునేవారు ఈ బిద్అత్‌లకు (వింతపోకడలకు) దూరంగా ఉండాలి.

**అల్లాహ్ తఆలా మనందరినీ ఇటువంటి అధర్మకార్యాలకు కల్పితాలకు, దైవధిక్కారణకు దూరంగా ఉంచమని ప్రార్థిస్తున్నాను ఆమీన్.**

★ ★ ★ ★ ★